

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

APRIL - 2012

సంవత్సర చందా రూ. 50/-

# క్రీస్తు సంఘములు సమర్పించు సత్యవాణి టి.వి. ప్రసారములు

ప్రతి ఆదివారం సాయంత్రం 6.00 గం॥లకు శుభవార్త

ప్రతి బుధవారం సాయంత్రం 6.30 ని॥లకు రక్షణ

ప్రతి గురువారం మధ్యాహ్నం 2.30 ని॥లకు రక్షణ

ప్రతి శనివారం ఉదయం 8.00 గం॥లకు ఆరాధన

ఛానల్‌లలో వీక్షించండి.

ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సులో చేరండి. ఆ కోర్సు పూర్తిచేసి ఒక బైబిలును ఉచితముగా బహుమతి పొందండి. ఈ రోజే మాకు వ్రాయండి. మీ ఇరుగుపొరుగు వారు కూడా ఈ కోర్సు చేయవచ్చును.


మా అడ్రస్

**సత్యవాణి**

**పో.బాక్సు నెం. 80,**

**కాకినాడ. ఎ.పి.**

**533 001.**

**ఫోన్ : 0884 – 2363722**

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada,A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 32 | ఏప్రియల్ - 2012 | సంచిక - 9


## క్రీస్తు నామము
(The Name of Christ)

ఈ లోకములో ఉద్భవించిన వ్యక్తులందరికంటె యేసు క్రీస్తు ప్రత్యేకమైనవాడు. ఆయన అసాధారణ మానవుడు. ఆయన దేవుని కుమారుడు. యేసు అను పదమునకు రక్షకుడు అని యర్ధము. "తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టబడెను" (మత్తయి 1:21).క్రీస్తు అను పదమునకు అభిషక్తుడు అని అర్ధము. యేసు క్రీస్తు నామము ఒక అసాధారణమైన నామము. ఆ నామములో గల విశేషతను మనము కొంత తెలిసికొందము.

క్రీస్తు నామమున రక్షణ యున్నది యని బైబిలు బోధించుచున్నది: " మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొంద వలెనుగాని, అకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున మనము రక్షణ పొందలేము" అని అపొ. కా. 4:12 లో వ్రాయబడి యున్నది.

బాబా లనబడినవారును, గురువులనబడిన వారును అనేకులు ఈ లోకములో మనకు కన్పించవచ్చును గాని, వారిలో యే ఒక్కడును ఒక పాపిని రక్షించుటకై తన రక్తాన్ని క్రీస్తువలెచిందించి యుండలేదు. యేసు క్రీస్తు అయితే అనేకుల పాపక్షమాపణ నిమిత్తము తన పవిత్ర రక్తమును సిలువపై చిందించి మనకు విమోచనను అనుగ్రహించుచున్నారు.

అందువలననే క్రీస్తు నామము అన్ని నామములకంటెను పైనామమై యున్నది. క్రీస్తు నామములో పాపులకు రక్షణ యున్నది గనుక లోకమందంతయు ఆయన నామము ప్రకటింపబడవలెనని దేవుడు కోరుచున్నారు: "అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమిక్రింద వున్న వారిలోగాని ప్రతివాని మోకాలు యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పు కొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను" అని ఫిలిప్పీ 2:9-11లో వ్రాయబడి యున్నది.

ఒకడు రక్షణ పొందవలెననిన క్రీస్తు నామమందు విశ్వాస ముంచవలెను. "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయు వాడనియు నమ్మవలెను" అని హెబ్రీ 11:6లో వ్రాయబడియున్నది. "మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుచున్నారు. నాయందును విశ్వాసముంచుడి" యని యోహాను 14:1లో యేసు పలికెను. "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీయింటివారును రక్షణ పొందుదురని" పౌలు, సీలా యనువారు అపొ. కా. 16:31 లో బోధించిరి. "తన్ను ఎందరంగీకరించిరో వారి కందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" అని యోహాను 1:12 బోధించుచున్నది. "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచి మీరు నిత్యజీవము గలవారని తెలుసుకొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను. అని భక్తుడైన యోహాను 1 యోహాను 5:13 లో వ్రాసెను. గనుక మిత్రులారా, యేసుక్రీస్తు నామమందు విశ్వాసము లేకుండ పాపవిమోచన పొందుట అసాధ్యమని గ్రహించుడి.

రక్షణ పొందుటకు క్రీస్తు నామమందు విశ్వాసముంచుటయే గాక మన పాపముల విషయమై మారుమనస్సు పొంది ఆయన నామమున బాప్తిస్మము

పొందవలెను : "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని అపొ.కా. 2:38 బోధించుచున్నది. అంతే కాదు "ప్రభువు నామమును ఒప్పుకొను ప్రతివాడును దుర్నీతినుండి తొలగి పోవలెను" అని దైవవేదము బోధించుచున్నది" (2 తిమో 2:19).

క్రైస్తవుడయిన ప్రతివాడును ప్రభువు నామమున దేవుని ఆరాధించుటకు కూడుకొనవలెనని బైబిలు బోధించుచ్నుది. మత్తయి 18:20లో, "ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో వారి మధ్యనేనుందునని యేసు వాగ్దానము చేసెను. క్రీస్తు సన్నిధిని మనము కోరుచున్న యెడల ఆయన నామమున కూడుకొనుట అత్యవసరము.

మనము ఆరాధన చేయునప్పుడు సమస్తమును ఆయన నామమున చేయవలెనని లేఖనములు బోధించుచున్నవి:"మరియు మాటచేతగాని, క్రియచేతగాని మీరేమిచేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు సమస్తమును ఆయన పేరటచేయుడి" యని కొలస్స 3:17 లో వ్రాయబడి యున్నది.

కొందరు యేసు తల్లియైన మరియ ద్వారాను, మృతులైన భక్తుల నామములను బట్టియు ప్రార్థించుచున్నారు. అట్లుగాక మన ప్రార్థన విజ్ఞాపనలు అన్నియు క్రీస్తుద్వారా తండ్రియైన దేవునికి తెలియజేయవలెను. "దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసను నరుడు" (1తిమోతి 2:5). అందుకే "మీరు నానామమున దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచబడుటకై దానిని చేతును" అని ఆయన తన అపొస్తలులకు వాగ్దానము చేసెను (యోహాను 14:13,14).

సంఘము క్రీస్తునామమును ధరించుకొనవలెను. సంఘము క్రీస్తుయొక్క పెండ్లికుమార్తెయని చెప్పబడినది. పెండ్లికుమార్తె ఆయన నామమును ధరించును (ప్రకటన 21:9). క్రీస్తుకు ఒకేఒక్క పెండ్లికుమార్తె లేక భార్య యున్నది. అదియే ఆయన సంఘము. సంఘము నమ్మదగినది పవిత్రమైనది అయితే, అది క్రీస్తు నామమును ధరించుకొనును. అందువలన క్రీస్తు సంఘమనబడును. అది అస్థిరమైనది అపవిత్రమైనది అయితే క్రీస్తు నామమును గాక వేర్వేరు నామములను ధరించుకొనును. నీవున్న సంఘము క్రీస్తు నామమును ధరించుకొని యున్నదా?

దేవుని బిడ్డలు క్రీస్తు నామమును ధరించుకొనవలెను. దేవుని ప్రజలు ఒక క్రొత్త నామమునుబట్టి పిలువబడుదురని

యెషయా 62:3 లో ప్రవచింపబడెను. క్రొత్తనిబంధనలో దేవుని ప్రజలు క్రైస్తవులనబడిరి యని అపొ.కా. 11:26లో మనము చదువగలము. క్రైస్తవుడు అనగా క్రీస్తువంటివాడు. క్రీస్తును ధరించినవాడు అని యర్థము. క్రైస్తవుడు అనునది దేవుడు మనకు ఇచ్చిన నామమై యున్నది. ఆనామముద్వారా మనము దేవుని మహిమపరచవలెను. కొందరు క్రైస్తవులమని చెప్పుకొనుటకు సిగ్గుపడుదురు. అట్టివారి విషయమై క్రీస్తు కూడ తీర్పుదినమందు సిగ్గుపడును. అయితే "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ ననుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను" అని 1 పేతురు 4:16 లో వ్రాయబడి యున్నది.

యేసుక్రీస్తునందు రక్షణ యున్నది. ఆయన నామమందు మనకు నిత్యజీవము ఉన్నది. ఈ లోకమందున్న పాపులందరును క్రీస్తు యేసుద్వారా రక్షణ పొందవలెనని దేవుడు కోరుచున్నారు. ఆయన నామమునుగూర్చి మనము వినగల్గునట్లు సర్వలోకమందంతటా సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడియని ఆయన తన అనుచరుల నాజ్ఞాపించెను (మార్కు 16:15). ఆయన నామమునుగూర్చి మనము చదువుకొని విశ్వసించి, నిత్య జీవము పొందునట్లు క్రొత్తనిబంధన గ్రంధమును ఆయన మనకు వ్రాయించి యిచ్చెను: "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామ మందు జీవము పొందు నట్లును" అందున్న సంగతులు వ్రాయ బడెను (యోహాను 20:31).

క్రీస్తు నామములోని విశేషతను నీవు ఈపాటికే గ్రహించి యుందువని నా విశ్వాసము. అట్లయిన ఆయన నామమందు విశ్వాసముంచి, నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది ఈనాడే ఆయన నామమును నీవు ఎందుకు ధరించుకొనరాదు?

## సంఘ కృషి కొరకు సంకల్పించుట
## ( Planning a Programme of Work )

సంఘకృషి కొరకు సంకల్పించుటను గూర్చి బైబిలు ఏమియు బోధించుటలేదు. అయినను ప్రభువు మనకు కామన్ సెన్సును అనుగ్రహించి ఆయన చిత్తాన్ని చాల సూక్ష్మ పదములతో మనకు తెలియ జేసారు. ఆయన పనిని గూర్చి సంకల్పిం

చుటలో మన కామన్‌సెన్సును వినియోగించాలని ఆయన కోరును. తద్వారా మనం అనేకులకు సత్యసువార్తను అందియ్యాలని ఆయన కోరుచున్నారు.

మనుష్యుడు తన స్వంత జ్ఞానమును బట్టి ఆయన రక్షణ సంకల్పమును, ఆరాధన విధానమును తెలిసికొనలేడు. అయితే మనం సువార్తను ఏరీతిగా చాటుదుమో అది మనకే విడిచిపెట్టబడి యున్నది. సువార్త చాటుటకు పౌలు తన కాలము నాటి పద్ధతులన్నీ వినియోగించాడు. అయితే పౌలుకు లేని అనేక సౌకర్యాలను నేడు మనం కలిగి యున్నాము. ప్రజల హృదయాల్లోకి దేవుని సత్యసువార్తను తీసికొనివెళ్లడం సంఘ పెద్దల యొక్క బాధ్యతయై యున్నది. మనం దేనినైనా సాధించాలంటే దానిని గూర్చి ముందుగానే సంకల్పించుకొని ప్రణాళికను సిద్ధపరచుకోవాలని మనకు తెలుసు. అందువలన సవినయంగా దిగువ కొన్ని సలహాలనిచ్చుచున్నాము .

సంఘ పనులంటే అందరిపనులు, అందరి పనులు అంటే సాధారణంగా ఎవరు పట్టించుకోరు గనుక సంఘపనుల కొరకు ఒకరిని నియమించుకొనుట అత్యవసరము. సాధారణంగా సంఘసభ్యులను ఆయా పనుల కొరకు కమిటీలుగ నేర్పరుస్తాము. కొన్ని సందర్భల్లో ఆయా పనులు కొరకు ఒక్కడే సరిపోవును గాని మరికొన్ని పనులకొరకు ఇద్దరిని లేక ముగ్గురిని నియమింపవచ్చును. వారిలో ఒకనిని ఆ కమిటీకి చైర్మన్‌గా నియమించి బాధ్యతలు అప్పగించవలెను. అలాగ బాధ్యతలు స్వీకరించినవాడు తనకప్పగించిన పని సక్రమముగా జరిగేలాగున చూడ వలెను. లేనియెడల ఆ పని జరిగించబడదు. ఇప్పుడు సంఘకార్య కలాపములను కొన్నింటిని చూతము :

**దేవుని వాక్యము బోధింపబడుట :**

యిది సంఘము యొక్క అతి ప్రాముఖ్యమైన పని గనుక దీనికి మనం ప్రాధాన్యతనియ్యాలి. సువార్త మానవులను రక్షించే శక్తి గనుక సువార్త బోధింపబడాలి, యిది అత్యవసరం. "వాక్యమును ప్రకటింపుము" అని తిమోతిని పౌలు హెచ్చరించాడు. అట్లు చెప్పుటలో పౌలు అతనికి అత్యంత ప్రాముఖ్యమైన పనిని అప్పగించాడు. సువార్తబోధించు పని అప్పగింపబడినవాడు ఎవరు బలవంతము చేయకుండగానే ఆ పనిని చేయును. గాని అనారోగ్యము వలన గాని మరింకేదైనా కారణము వలనగాని అతడు ఆ పని కొన్ని సమయాల్లో చేయలేకపోవచ్చును. గనుక ఆపని కొరకు తాత్కాలికముగా ఇంకొకరు నియమింపబడాలి.

స్థానిక సువార్తికుని స్థానమును భర్తీ చేయుటకు స్థానికి సభ్యులే యుంటే చాలమంచిది. లేదా వేరొక గ్రామములో

యున్న బోధకుని సహాయమునభ్యర్థింప వచ్చును. స్థానిక సువార్తికుని స్థానములో ఎవరు బోధించాలో సంఘ పెద్దలే నిర్ణయి స్తారు.

**సంఘకృషి :**

యిది కూడ సంఘము యొక్క ప్రాముఖ్య విధి. సంఘ కృషిని గూర్చి సంవత్సరారంభములోనే ప్రణాళికలు వేస్తారు. అయినను దానిని గూర్చిన ప్రణాళికను సిద్ధపరచుటకు ఎవరో ఒకరు బాధ్యతవహించాలి. లేదా ఒక కమిటీకి అప్పగించాలి. ఆ కమిటీలో ఒకరిద్దరు పెద్దలు తప్పక యుండాలి.

ఈ కమిటీవారు సిద్ధపరచిన ప్రణాళికను పెద్దలు ఆమోదించాలి. సంఘపనిలో సభ్యులందరు పాత్రవహిం చేలాగున చూస్తే, సంఘములో ఐక్యత యుండును. ప్రతి విషయం పెద్దలే నిర్వహి స్తుయుంటే సభ్యులు తాము చేయవల సినది యేదీ లేదనిభావిస్తు కొంత కాలానికి వేరే స్థానిక సంఘాన్ని ఎంచు కొంటారు.

**ఆదివారపు ఉదయ బైబిలు క్లాసులు :**

చాల స్థానిక సంఘాల్లో ఇప్పుడు చదువుకొనిన వారి సంఖ్య పెరుగుచు యున్నది. యిది చాలమంచిది. అట్టి వారి లో బైబిలు క్లాసులు బోధించుట కాసక్తిగల వారిని ఎంచుకొని పెద్దలు వారికి ఆ బాధ్యతలు అప్పగించాలి. అట్టివారికి తమ యిష్టం వచ్చినట్లు బైబిలు క్లాసులను నిర్వహించాలనే స్వేచ్ఛ ఇయ్యకూడదు. యేమి బోధించాలో అతనికి తెలియజెప్పే సలహాదారులు, పెద్దలుగాని, స్థానిక బోధ కుడు గాని యుండాలి. అట్టివారి పర్య వేక్షణలో ఆదివారపు ఉదయం బైబిలు క్లాసులు నిర్వహించబడితే శ్రేష్టము.

బైబిలు క్లాసులు తరగతుల రీతిగ లేక వయసుల వారిగ విభజింపబడుట మంచిది. ప్రతి తరగతికి ఒక బైబిలు టీచర్ యుండుట మంచిది.

**బుధవార సాయంకాల తరగతులు :**

అనేక స్థానిక సంఘములు ఇప్పుడు బుధవార సాయంకాల కూటము లు బైబిలు తరగతులు నిర్వహించుచు న్నారు. సంఘములో యున్న బోధకుడు గాని, ఆసక్తి కలిగి బోధించుటకిష్టపడుచున్న పురుషులుగాని ఈ సాయంకాల కూట ములలో ఉపదేశించవచ్చును. బైబిలును పుస్తకముల వారీగా, లేక అధ్యాయముల వారీగాఉపదేదేశించుటకు యిట్టి కూట ములు సహాయపడును.

**బహిరంగముగా ఉపన్యసించుటకు తర్ఫీతు :**

ప్రతి స్థానిక సంఘము తమ సభ్యులకు బహిరంగముగా ఉపన్యసిం చుటకు తర్ఫీతునిస్తే మంచిది. మొదటిగా ప్రతివారు బైబిలు గ్రంథమును తప్పు ఒప్పులు లేకుండా వినబడులాగున చద వుటకుపకరించుకోవాలి. ఒకడు చదివిన తరువాత అతని విధానాన్ని గూర్చి

సభ్యులు సలహాల నియ్యవచ్చును. అది విమర్శకాదు గాని సలహారీతిగ యుండ వలెను. అలాగే కూటములలో ముందు ప్రార్థన చేయుటకు అట్టివారికి తరుణ మియ్యాలి. ఈ రీతిగా వారికేమైనా స్టేజి భయం (stage faer) ఉంటే దానిని క్రమేపి వారు జయించగలరు.

**ఉపదేశకులుగా తర్ఫీతు :**

అమెరికాలో బైబిలు టీచర్ ట్రెయిం నింగ్ ప్రోగ్రాములుంటాయి. చాల మందికి యివి సహాయపడ్డాయి అయితే చాల మంది యేమీ బోధించాలో తెలి యక, ప్రణాళిక లేక ఇబ్బంది పడ్డారు. క్లాసులో యున్నవారు ప్రశ్నలడిగితే వారికి తగురీతిగ సమాధానమియ్యాలి. ప్రతి సభ్యుడు బైబిలు క్లాసులకు హాజరుగుటకు ఆసక్తి కలిగియుండాలి. ఉపదేశకులు కూడ ఆసక్తి కలిగిబోధించాలి.

అలాగే సంఘ సభ్యులందరు పాటలు పాడుటకు, నేర్చుకొనుటకు ఆసక్తి కలిగి యుండాలి. నిజానికి పాటలు పాడే సమయంలో హాజరైన వారిలో సగం మంది నోరువిప్పరు. అయితే మనం పాటలు పాడాలని ప్రభువు ఆజ్ఞాపించారు. గనుక పాటలు పాడకయుంటే ప్రభువుకు అవిధేయలమై యున్నట్లు పరిగణించ బడ్తాది. మనకు మంచి స్వరము లేక పోయినను, మిగతా వారితో కలిసి పాడాలి. అయినను, మనం ప్రయత్నిస్తే తప్పక పాటలు నేర్చుకోగలము, పాడగలము కూడ. అందువలన ప్రతి స్థానిక సంఘము పాటలు నేర్చుకోడానికి కొంత సమయం కేటాయించుట మంచిది.

**యువకులకు, తల్లిదండ్రులకు తర్ఫీతు:**

సంఘములో యున్న యువతీ యువకులకు తగురీతిగ తర్ఫీతునియ్యాలి. వారు త్వరలో వివాహితులవుతారు. గనుక వారు తమ కొరకు ప్రభువు కొరకు సరియైన వారిని ఎంచుకొనేలాగున తగురీతిగ తర్ఫీతునియ్యాలి. అలాగే తల్లిదండ్రులకు కూడ వారి బాధ్యతలను తెలియజేయు క్లాసులు నిర్వహించబడాలి. తమ బిడ్డలను ప్రభువు కొరకు పెంచే బాధ్యతను దేవుడు తల్లిదండ్రుల కప్పగించారు. గృహములో వారిచ్చే శిక్షణయే చాల ప్రాముఖ్యమైనది. గృహ వ్యవస్థ పాడైతే, అంతా పాడవుతాది. గృహాలు విజయవంతమైతే, సంఘాలు విజయాన్ని సాధిస్తాయి.

-ఎల్. ఆర్. విల్సన్.

# అవినీతిలో ఆరి తేరిన పోతీఫరు భార్య
## (Mrs Potiphar - Persistent in unrighteousness)

యోసేపు యొక్క సహోదరులు అసూయవలన అతని బానిసగా అమ్మి వేసిరి. ఫరోరాజు యొక్క ఉద్యోగస్థుడగు పోతీఫరు అతనిని కొనెను. యౌవనస్థుడగు యోసేపు మనస్సాక్షి గలవాడై యుండెను గనుక యోసేపు నిమిత్తము దేవుడు ఫరో యింటిని ఆశీర్వదించెను. అందువలన ఫరో తనకు కలిగిన దంతయు యోసేపు చేతికప్పగించెను. అతడు యోసేపునందుంచిన [illegible]కము వలన తాను ఆహారము తినుట తప్ప తన కేమి ఉన్నదో ఏమిలేదో [illegible]ంచిన వాడు కాదు (ఆది.కా. 39:6).

హెబ్రీ యౌవనస్థుడైన యోసేపు తన తల్లి వలె రూపవంతుడును సుందరుడునై యుండెను (ఆది.కా. 29:17;39:6). యోసేపు రూపవంతుడై యుండుట చూచి పోతీఫరు భార్య అతని మీద కన్ను వేసెను. తనతో శయనించుమని అతని కోరెను. అయితే అతడు ఒప్పక తన యజమానుడు ఆమెను తప్ప మిగతా అన్ని విషయములను తన చేతికప్పగించెనని, ఆమెతో శయనించి అంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికిని తన యజమానునికిని విరోధముగా పాపము కట్టుకొనననని చెప్పెను. ఆమె ఒల్లక దినదినము యోసేపుతో మాటలాడుచుండెనుగాని అతడామె మాట విన్నవాడు కాదు. అట్లుండగా ఒకనాడు అతడు పని మీద ఇంటి లోపలికి వెళ్లినపుడామె అతని వస్త్రము పట్టుకొని తనతో శయనించుమని చెప్పగా అతడు తన వస్త్రము ఆమె చేతి లో విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెను. ఆమె తన సిగ్గును అవమానమును కప్పుకొను నిమిత్తము యింటిలోని మనుష్యులను పిలిపించి గోల[illegible]. అదే సంగతిని ఆమె తన భర్తకు [illegible]సెను. అతడు కోపోద్రేకుడై యోసేపును చెరసాలలో వేయించెను. పోతీఫరు తన భార్యమాటలను పూర్తిగా నమ్మినవాడైతే యోసేపు జీవితం చెరసాలలో వేయబడినంత మాత్రాన ముగియ లేదు. చివరికి యోసేపు విడుదల చేయబడి ప్రముఖ అధికారిగా నియమింపబడెను. అయితే ఇప్పుడు మనము యోసేపును గాక పోతీఫరు భార్యను గూర్చి తెలిసికొనుటకు కేంద్రీకరింతము.

**నేర్చుకో దగిన సూత్రములు :**

**పోతీఫరు భార్య అహంభావము గలది :** ఆమె తన కోరికలను గూర్చే ఆలోచించు కొనేది. యితరుల కోరికలను అవుసరా

లను ఆమె ఎన్నడు పరిగణించ లేదు. నాకు, నేను, అనే తలంపులలోనే ఆమె మునిగి యుండేది. మిగతావారికంటె తన కోరికల వలన యోసేపు ఎట్లు స్పందిస్తాడో ఆమె ఎన్నడు ఆలోచించ లేదు. ఆమె తన భర్తను గూర్చి కూడ యేమీ ఆలోచించలేదు. తన కోరిక ఏదో అమెకు తెలుసు దానిని తీర్చుకోవాలను కొన్నది.

పోతీఫరు భార్యవలె నేడు అనేకు లున్నారు. వాళ్లు కేవలం స్వార్థ పరులు ఎల్లప్పుడు 'నాది,నాకు , నేను అనే వారు ఆలోచిస్తారు. ఇట్టి దుష్టలక్షణమును గూర్చి లేఖనములు హెచ్చరించుచున్నవి. "కావున మనుష్యులు మీకు ఏమి చేయ వలెనని మీరు కోరుదురో అలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మ శాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునై యున్నది" యని మత్తయి 7:12 చెప్పు చున్నది. తరుచు ఈ లేఖన భాగం బంగారు సూత్రమని చెప్పబడుచున్నది. మన కెట్లు చేయబడాలని కోరుదుమో అట్లే యితరులకు మనం చేయాలి. పాత నిబంధన కాలములోనే ఈ సూత్రము అమలులో యుండెనని యేసు చెప్పెను. నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింప వలెనని మోషే ఇశ్రాయేలీయులకు చెప్పెను (లేవీ 19:18). మనలను మనమే ప్రేమించిన యెడల, మంచి అంతా మనకే జరగాలని కోరుకొంటాము. అట్లే యితరులను మనం ప్రేమించిన యెడల వారికి కూడ మేలు జరగాలని కోరు కొంటాము. ధర్మ శాస్త్రోపదేశకుడు యేది గొప్ప అజ్ఞయని యేసును అడిగినప్పుడు, "ఆయన నీపూర్ణ హృదయముతోను. నీపూర్ణాత్మతోను. నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననున దియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదైనది యునైన అజ్ఞ. ఈ రెండు అజ్ఞలు ధర్మశాస్త్ర మంతటికిని ప్రవక్తలకును ఆధారమునై యున్నవని అతనితో చెప్పెను. మనం సంబంధము కలిగియున్నపుడది మొదటిగా దేవుని ప్రేమవలనను, మనపొరుగు వాని ప్రేమ వలనను ఆధారపడియుండవలెను. ఈ రెండు అజ్ఞలు సరిసమానములని యేసు చెప్పెను ఒకటి చేయకుండా రెండవ దానిని నెరవేర్చలేము.

ఈ సూత్రాన్ని గలతీ పత్రికలో అపొ.పౌలు వివరించాడు. "ధర్మశాస్త్ర మంతయు నిన్నువలెనీపొరుగు వానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూ ర్ణమై యున్నది. (గలతీ 5:14). ఈ విష యంలో రోమాలో యున్న సహోదరులు ఒక పాఠము నేర్చుకొనవలసి యున్నది. పౌలు వారికిట్లుబోధించాడు: "ఒకనినొకడు ప్రేమించు విషయములో తప్ప మరేమియు ఎవనికిని అచ్చియుండవద్దు నిన్నువలెనీ పొరుగు వానిని ప్రేమింపవలెనను వాక్యము

లో ధర్మశాస్త్రము సంక్షిప్తముగా ఇమిడి యున్నది. ప్రేమ పొరుగు వానికి కీడు చేయదు. గనుక ప్రేమ కలిగి యుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటయే" (రోమా 13:8-10).

ఈ కొద్ది వాక్యములు నేను, నాది అనే తత్వము పాపమని మనకు బోధించు చున్నవి. ఇట్టిస్వార్ధస్వభావము వలన పరలోకము చేరుకోలేము. నీవు పోతీఫరు భార్యవలె యుండవద్దు స్వార్థాన్ని కట్టిపెట్టు.

**పోతీఫరు భార్య అబద్ధికురాలు:**

అబద్ధము లాడుట పోతీఫరు భార్య కున్న మరొక పాపము బలహీనత. తన కోరిక నెరవేరనందున అబద్ధములాడింది. యోసేపు ఆమెతో అన్ని విషయములలోను నీతిగా ప్రవర్తించాడు. ఆమె నిందలన్నీ నిరాధారములు.

ఎవరినైనా మోసగించుటకు అవాస్తవాలు చెప్పుట అబద్ధము యితరులను గాయపరచుటకు గాని, తన్ను తాను రక్షించుకొనుటకు గాని అవాస్తవములు సృష్టించుట జరుగును. అబద్ధములాడు వారి యెడల దేవుని తత్వము లేఖనములలో విపులముగానే యున్నది. దిగువ లేఖనములను పరిశీలించుము.

"నీతి మంతునికి కల్లమాట అసహ్యము" (సామె 13:5). దుర్మార్గులు అబద్ధములాడుటకు ఇష్టపడుదురు (కీర్తన 52:3), అదివారికి సంతోషము (కీర్తన 62:4). వారు అబద్ధమును వెదకెదరు (కీర్తన 4:2). లక్ష్యపెట్టెదరు (కీర్తన 17:4). అబద్ధములాడుట వలన ఘోరమైన నేరములు జరుగును (హోషేయ 4:1-2).

అబద్ధమును గూర్చి అబద్ధములాడు వారిని గూర్చి బైబిలు మొదటినుండి చివరివరకు చెబుతునే యున్నది. ఏదేను వనములో సాతానుడు అబద్ధములాడే కళను మొదట ప్రారంభించాడు. వాడు సర్పము రూపములో వచ్చి దేవుడు నిషేధించిన ఫలమును తినునట్లు హవ్వను ప్రోత్సహించాడు. అపవాది అబద్ధికుడును. అబద్ధమునకు జనకుడునై యున్నాడని యేసు ప్రభువు చెప్పారు (యోహాను 8:44). "పిరికి వారును, అవిశ్వాసులును. అసహ్యులును, నరహంతకులును వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధికులును, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలు పొందుదురు, ఇది రెండవ మరణము" అని బైబిలుబోధించుచున్నది. (ప్రకటన 21:8). అబద్ధములాడువారెవరును పరలోకములో ప్రవేశింపరు (ప్రకటన 22:14).

మానవజాతి అబద్ధములాడే పాపముతో నిండి యున్నారని బైబిలు చరిత్ర అంతటిలో మనము గ్రహించగలము బైబిలులో ప్రఖ్యాత వ్యక్తులు ఏదో ఒక సమయంలో అబద్ధములాడుట గమనిం

చ గలము. ఒక్కొసారి అవి సగం సత్యాలు మాత్రమే.అయినను సరే యితరులను మోసగించడానికి పలికిన మాటలు అవి.

ఎవరినైనా ప్రోత్సహించడానికి మనం అబద్ధము చెప్పెనట్లయితే, అది వారికి సరదాగా అనిపించవచ్చును. గాని దేవుని దృష్టిలో అది అబద్ధమే. అబద్ధము చెప్పి ఎవరినైనా సంతోషపెట్టుట కంటే యేమీ చెప్పకుండా యుంటేనే మంచిది.

**పోతీఫరు భార్య అవినీతి పరురాలు:**

అక్రమముగా నడుచుకొనునది అవినీతిపరురాలు. తన బిడ్డలునైతిక సత్ప్రవర్తన కలిగి యుండాలని దేవుడు కోరుచున్నారు. "అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి, జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనము గలవారైనను పురుష సంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. మీలో కొందరు అట్టి వారై యుంటిరిగాని ప్రభువైన యేసు క్రీస్తు నామునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి పరిశుద్ధపరచబడిన వారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (1 కొరింథీ 6:9-11).

అపొ.పౌలు పై విధముగా కొరింథులోని క్రైస్తవులకు వ్రాసాడు. వారిలో కొందరు యిది వరలో అట్టి అవినీతి కార్యములను జరిగించారు. గాని వారిప్పుడు క్రైస్తవులై అట్టికార్యములను విసర్జించారు. నీతిని అవినీతిని అపొ.పౌలు ఇట్లు తారతమ్యము చేసిచూపాడు; "శరీర కార్యములు స్పష్టమై యున్నవి. అవేవనగా జారత్వము, అపవిత్రత, కావముకత్వము, విగ్రహారాధన, అభిచారము ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు విమతములు అసూయలు మత్తతలు, అల్లరితో కూడిన ఆట పాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. అయితే ఆత్మఫలమేమనగా ప్రేమ, సంతోషము,సమాధానము, దీర్ఘశాంతము దయాళుత్వము, మంచి తనము విశ్వాసము సాత్వికము ఆశానిగ్రహము. ఇట్టి వాటికి విరోధమైననియమము ఏదీలేదు" (గలతీ 5:19-23).

నీవు పోతీఫరు భార్యవలె యుండ వద్దు. ఆత్మఫలములతో నిండుకొని, జీవితం గడుపు.

**పోతీఫరు భార్య పట్టు దల కలిగిన వ్యక్తి :**

పోతీఫరు భార్య జీవితమును మనము పఠించుచుంగా ఆమె జీవితమును మనం అనుకరింపరాదని గ్రహించుకోవాలి. అయితే ఆమెలో ఒక లక్షణం వున్నది.

దానిని మనం అనుకరించ వచ్చును. ఆమె తన కోరిక నెరవేర్చు కొనడానికి పట్టుదల కలిగి యుండెను.

దిగువ సంగతులలో మనము పట్టుదల కలిగి యుండాలి.

ప్రార్ధనలో పట్టుదల కలిగి యుండాలి. "మీ పాపములను ఒకనితో నొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థత పొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్థన చేయుడి,నీతిమంతుని విజ్ఞాపనము మన:పూర్వకమైనదై బహుబలము గలదై యుండును" (యా కోబు 5:16).

బైబిలు పఠనములో పట్టుదల కలిగి యుండాలి. "వీరు థెస్సలోనికలో యున్నవారికంటె ఘనులై యుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి పౌలును, సీలయు చెప్పిన సంగతులు ఆలాగున ఉన్నవో లేవో అని ప్రతి దినము ను లేఖనములను పరిశోధించుచువచ్చిరి" (అపొ.కా. 17:11).

నైతిక ప్రవర్తనలో పట్టుదల కలిగి యుండాలి, "మనము భక్తిహీనతను ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసు క్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు ఈ లోకములో స్వస్థ బుద్ధితోను నీతితోనుబ్రదుకుచుండవలెను" (తీతు 2:12-13).

సువార్తలో పట్టుదల కలిగి యుండాలి. "మీరు మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరి యైతిరి; ఎందుకనగా మీ యొద్దనుండి ప్రభువువాక్యము మాసిదోనియలోను అకయలోను మ్రోగెను; అక్కడ మాత్రమేగాక ప్రతిస్థలమందును దేవుని యెడల ఉన్న మీ విశ్వాసము వెల్లడాయెను గనుక, మే మేమియు చెప్పవలసిన అవశ్యము లేదు" (1 థెస్స 1:7-8).

బిడ్డలను పెంచుటలో పట్టుదల కలిగియుండాలి: " తండ్రులారా మీపిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి" (ఎఫెసీ 6:4).

మనజీవితంలో పట్టుదల కలిగి యుండవలసిన అంశములలో యివి కొన్ని మాత్రమే. నీవు పోతీఫరు భార్యవలె యున్నావా? స్వార్థపరు రాలవా? నిన్నెరిగినవారు నీవు అబద్ధములాడుదు వందురా? నీతలంపులలోను, క్రియలలోను ఈలోక అవినీతికి చోటిచ్చావా? అవినీతిలో నీవు పట్టుదల కలిగి యున్నావా? అట్లయిన మారుమనస్సు పొంది దేవుని యొద్దకు రమ్ము పరలోకములో అందరితోను సంతోషముగా యుండును.

– బోని రష్మోర్

# సమృద్ధి జీవము

అమెరికా దేశములో ప్రతిసంవత్సరము రెండు లక్షల మంది ఆత్మహత్య చేసికొనుచున్నారు. 5 లక్షల 25వేల మంది ఆత్మహత్యకు ప్రయత్నము చేయుచున్నారు. వారికి తమ జీవితం జీవించదగినదిగా అగుపడదు.

నీవు క్రీస్తులోను క్రీస్తునీలోను వుంటే ఈ జీవితం జీవించదగినది. "గొర్రెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని" యేసుప్రభువు చెప్పారు (యోహాను 10:10). క్రీస్తులోనున్న సమృద్ధియైన జీవితం విస్తారమైన కృపననుగ్రహించును. "మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతి దానమును పొందువారు జీవము గల వారై మరి నిశ్చయముగా యేసుక్రీస్తను యొకని ద్వారానే యేలుదురు" (రోమా 5:17).

ఒక మనుష్యుని పాపము ద్వారా మానవజాతి యంతటి మీద మరణము ఏలుచున్నది. యేసునందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞలకులోబడువారు కృపాబహుళ్యతను పొంది క్రీస్తుతో కూడ ఈ జీవితంలో ఏలుదురు. ఆయన తన నీతిగల జీవితము ద్వారాను. సిలువ మరణముద్వారాను మనకు నిత్యజీవమును సిద్ధపరచారు, గనుక ఆయనతోకూడ మనమును ఏలుదుము.

ఆదాము యొక్క పాపఫలితముగా మనము మరణించుచున్నాము. అయితే మనము జీవించి ఆయనకులోబడిన యెడల, క్రీస్తుయొక్క నీతి జీవితము వలన మనము జీవింతుము. యిది దేవుని యొక్క శ్రేష్టమైన ప్రేమ, విస్తారమైన కృప అయ్యున్నది. మరణమునుండి, నాశనము నుండి తప్పించు నిమిత్తము దేవుడు తన కుమారుని పంపెను. ఆయన ప్రేమ గల వాడు కృపామయుడైన తండ్రి.

మరణపర్యంతము విధేయత గల వారు దేవునితో పరలోకములో నిత్య నివాసము చేతురు. అది ఆయన కృపయే. అందువలననే అపో.పౌలు ఎఫెసీయులకు ఇట్లు వ్రాసాడు: "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు, ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అదిక్రియల వలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడవీలులేదు" (ఎఫెసీ 2:8-9).

యేసుప్రభువునందు విశ్వాసముంచకుండా, మారుమనసు పొందకుండా, ఆయన నామమును ఒప్పుకొనకుండా, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందకుండా మనము రక్షింపబడలేము, తదుపరి

నీతిక్రియలు చేయకుండా రక్షింప బడ లేము. అయితే మన విధేయత వలనను, నీతిక్రియల వలనను రక్షణను సంపాదించుకొనలేము. రక్షణ, నిత్యజీవము అనునవి ప్రేమామయుడైన దేవుని చేతినుండి కలుగు ఉచిత వరములు. మన విధేయత ద్వారా, నీతి క్రియలు ద్వారా ఈవరములను మనము పొందుదుము.

"ఆయన కుమారుడై యుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణ సిద్ధిపొందిన వాడై మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధానయాజకుడని దేవుని చేత పిలువబడి తనకు విధేయులైన వారందరికి నిత్య రక్షణకు కారకుడాయెను (హెబ్రీ 5:8-10). "సత్ క్రియను ఓపికగా చేయుచు మహిమను, ఘనతను అక్షయతను వెదకువారికి ఆయన నిత్యజీవము నిచ్చును" (రోమా 2:7). సమృద్ధియగా నిండిపొర్లి పారుచున్నది". ఇందు నిమిత్తమై మనము దేవునిస్తుతించాలి ఘనపరచాలి. ఆత్మ హత్యలు చేసికొన్న వారు నిరీక్షణను పూర్తిగా కోల్పోవుదురు క్రైస్తవుని జీవితం అట్టిదికాకూడదు క్రైస్తవుడు పాపముల విషయమై మృతి నొంది క్రీస్తులో నూతనంగా జీవించు వాడు.

– దేవిడ్ మేసీ

## ఆశ్చర్యముగా చేయబడిన మానవుడు
## (Fearfully and Wonderfully Made)

మానవులు ఏమి చేసినా,గొప్ప యంత్రములు గాని, రాకెట్లు గాని, రోదసీ యాత్ర వాహనములు గాని లోప ములు లేనివి కావు. అందువలన ఒక్కో సారి ప్రమాదములు, ప్రాణనష్టము సంభ విస్తు యుంటాది. గాని దేవుడు మానవుని చేసినప్పుడు ఆయన ఏలోపము లేకుండా వానిని సృజించారు. మానవుని శరీరము ఎన్ని ఒడిదుడుకలకు , ఒత్తిళ్ళకు లోనైనా అది పనిచేస్తూనే యుంటాది. నీకు యుక్త వయస్సు వచ్చియుండి, నీవు 65-70 కిలోల బరువున్నట్లయితే, నీశరీరము దిగువ రీతిగా పనిచేయును.

24 గంటలు కాలములో నీ గుండె 103,689 సార్లు కొట్టుకొను.

నీరక్తము 1,68,000,000 మైళ్ళు ప్రసరించియుండును.

నీవు 23040 సార్లు ఊపిరి పీల్చుకొందువు 438 ఘనపుటడుగుల అక్సిజన్‌ను పీల్చియుందువు

3.25 పౌండ్ల ఆహారమును సేవించుదువు

2.9 లీటర్ల నీళ్లు త్రాగి యుందువు

7.8 పౌండ్ల మురికి విసర్జించుదువు

17.16 ఔన్సుల చెమట కార్చియుందువు

2.6 ఎఫ్ డిగ్రీల ఉష్ణోగ్రతను కల్పించి యుందువు.

4,800 మాటలను పలికియుందువు.

750 కండరాలను కదిపి యుందువు. నీ గోళ్లు 0.00046 అంగుళములు పెరిగి యుండును. నీవెంట్రుకలు 0.17414 అంగుళములు పెరిగి యుండును. మరియు నీ మెదడులో 7000 కణములకు పని చెప్పియుందువు.

అందువలననే కీర్తనకారుడు ఇట్లు చెప్పాడు : "నీవు నన్ను కలుగ జేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి. అందును బట్టి నేను నీకు కృతజ్ఞతా స్తుతులుచెల్లించుచున్నాను. నీ కార్యములు ఆశ్యర్యములు. ఆ సంగతి నాకు బాగుగా తెలిసి యున్నది" (కీర్తన 139:14)

-జె.ఆర్. వాగన్

## బర్నబా
## (Barnabas)

అపొ.కా. 4:36,37 "కుప్రలో పుట్టిన లేవీయుడగు యోసేపు అను ఒకడుండెను. ఇతనికి అపోస్తలులు, హెచ్చరిక పుత్రుడు అని అర్ధమిచ్చు బర్నబా అను పేరు పెట్టి యుండిరి. ఇతడు భూమి గల వాడై యుండి దానిని అమ్మి దాని వెల తెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టెను". పై వాక్య భాగములను బట్టి బర్నాబా యొక్క గుణగణాలను పరిశీలింతము.

1. బర్నబా అనగా హెచ్చరిక పుత్రుడు : (Son of Encouragement)

లేవీయుడగు యోసేపునకు హెచ్చరిక పుత్రుడు అను అర్ధమిచ్చుబర్నబా అను పేరు పెట్టిరి. చాలామంది ఇతరులను హెచ్చరించే వారుగా లేక ప్రోత్సహించే వారుగా ఉండకుండా ఇతరుల ఎడల విరుద్ధమైన భావాలను కల్గి యుంటారు. కానీ బర్నబా ఇతరులను హెచ్చరించేవాడుగా ఆదరించే వాడుగా ఉన్నాడు. పౌలును ఎవరూ నమ్మక పోయినప్పటికి పౌలును దగ్గరకు తీసికొని అపోస్తలులకు అతని పరిచయము చేసాడు. అపో. 9:26 "అతడు (పౌలు) యెరూషలేమునకు వచ్చి శిష్యులతో కలిసికొనుటకు ప్రయత్నము చేసెను గాని అతడు శిష్యుడని నమ్మక అందరూ అతనికి భయపడిరి". ఎందుకు భయపడ్డారు? పౌలు ప్రభువు యొక్క శిష్యులను ఈమార్గమందున్న పురుషులను స్త్రీలను బెదిరించి వారిని హింసించి, బంధించి యెరూషలేమునకు తీసికొని వచ్చుటకు ప్రధాన యాజకుల వద్ద అనుమతి తీసికొని దమస్కునకు ప్రయా

ణమై పోయెను. దమస్కు మార్గములో సౌలు దేవునిచేత పట్టుబడి క్రీస్తును రక్షకునిగా అంగీకరించి పాప క్షమాపణ నిమిత్తమై బాప్తిస్మము పొంది క్రీస్తే దేవుని కుమారుడని, రక్షకుడని ఆయనను గూర్చి ప్రకటించుచువచ్చెను. కాని జనులెవ్వరు నమ్మలేదు. పౌలు క్రైస్తవులను హింసించుటకే వచ్చెనని శిష్యులు భావించి అతని ఎడల నమ్మకము లేక అతనికి భయపడిరి. ఇతడు హింసకుడు అని వారు భావించారు. పౌలు యొక్క లోపాన్నే వారు గమని స్తున్నారు గాని అతని లోని మార్పును వారు ఆహ్వానించలేక పోయారు. అలాగే మనలో చాలా మంది ఇతరుల యొక్క లోపాలనే చూస్తారు గాని వారిలో వచ్చిన మార్పును చూడరు. ఇప్పుడైతే బైబిలు పట్టుకొని తిరుగుచున్నారు గాని ఇతని చరిత్ర మాకు తెలీదా అని ఇతరులను గూర్చి మాట్లాడుతూ ఉంటారు. ఇతరులఎడల దురాభిప్రాయాన్ని కల్గి యుండరాదు. బర్నబావలె సదభిప్రాయాన్ని కల్గి యుండాలి. అపో9:27 "అయితే అతనిని (పౌలును) దగ్గరకు తీసి అపోస్తలుల యొద్దకు తోడుకొని వచ్చి అతడు త్రోవలో ప్రభువునుచూచెననియు ప్రభువు అతనితో మాటలాడెననియు, అతడు దమస్కులో యేసు నామమును బట్టి ధైర్యముగా బోధించెననియు వారికి సవివరముగా తెలియపరచెను.

బర్నబా పౌలును ఆదరించి, ప్రోత్సహించి, హెచ్చరించి అపోస్తలులకు పరిచయము చేసాడు. పౌలు యొక్క పూర్వపు స్థితిని గూర్చి మనస్సునందుంచుకొనక ఆయనలోని మార్పును గమనించి, ఇతరులు త్రోసివేసినప్పటికి బర్నబా అతనిని చేర్చుకొని అపోస్తలులకు పరిచయము చేసాడు. క్రైస్తవులను హింసించేవాడుగా యున్న పౌలు పూర్తిగా మార్పు చెంది అన్య జనులు క్రైస్తవులుగా మారుటకు, అనేకుల జీవితాలను రక్షణ మార్గము లోనికి నడిపించుటకు, క్రొత్తనిబంధన లోని అనేక పుస్తకములు అనగా అనేక పత్రికలు వ్రాయుటకు దేవుని ఎడల కృప పొందాడు.

బర్నబా పౌలును మాత్రమే కాక ఇతరులను అనేకమందిని హెచ్చరించే వాడుగా ప్రోత్సహించేవాడుగా యున్నాడు. అపో.కా. 11:23 "అతడు (బర్నబా) వచ్చి దేవుని కృపనుచూచి సంతోషించి ప్రభువును స్థిరహృదయముతో హత్తుకొనవలెని అందరిని హెచ్చరించెను. మనమేలాగు ఉన్నాము? ఇతరులను ప్రోత్సహించేవారముగా ఉంటున్నామా? లేక ఇతరుల దోషాలను ఎత్తి చూపే వారముగా ఉంటున్నామా? ఇతరుల దోషాలను ఎత్తి చూపే విధానము నిజమైన క్రైస్తవ్యము కాదు. ఇది దేవుని చిత్తము కాదు. ఇతరులను క్రీస్తు మార్గములోనికి ప్రోత్సహించే వారముగా ఉండాలి. అందు చేతనే

అపోస్తలులు యోసేపు అను ఇతనికి హెచ్చరిక పుత్రుడు అనే అర్థమిచ్చు బర్నబా అని పేరు పెట్టారు. మనలను గూర్చి ఇతరు లేమను కుంటున్నారు? మనకు ఏపేరు పెట్టబడుచున్నది?

**2. బర్నబా దాతృత్వము కల్గిన వ్యక్తి: (Generous man)**

అపో.కా 4:37 "ఇతడు భూమి గలవాడై యుండి దానిని అమ్మి దాని వెల తెచ్చి అపోస్తలుల పాదముల యొద్ద ఉంచెను" అపో.కా. 4:32-35. "విశ్వ సించినవారందరూ ఏకాత్మ ఏక హృద యము గలవారై వారికి కలిగినది సమి ష్టిగా ఎంచిరి. భూములు, ఇండ్లను అమ్మి వాటి వెల అపోస్తలుల పాదముల యొద్ద ఉంచిరి. వారు ప్రతివానికి వాని వాని అక్కర కొలది పంచి పెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువలేదు". ఆదిమ సంఘము లోని వారు ఏకహృదయము, ఏకాత్మ కలిగి దాతృత్వము కల్గియుండిరి. బర్నబా కూడా దాతృత్వము కల్గి యున్నా డు. ప్రభువు పనినిమిత్తమై భూమిని అమ్మి దాని వెల అపొస్తలులకిచ్చెను. అననీయ సప్పీరాలు అమ్మినదానిలో కొంత ఉంచుకొని పరిశుద్ధాత్మను మోస ము చేసి ప్రాణాలుపోగొట్టు కొన్నారు.

బైబిలు ధనమును గూర్చి ఎంత గానో బోధిస్తూ యున్నది. ప్రభువు ఈలోకములో ధనమును కూర్చు కొన వద్దు పరలోకములో ధనమును సంపా దించు కొనుడి అక్కడ దొంగలు దొంగి లరు చిమ్మెట కొట్టివేయదు అని చెప్పెను. మీ ధనమెక్కడ ఉండునో మీ హృదయ మక్కడ ఉండును. ఒకడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టు కొంటే వాని కేమి ప్రయోజ నము అని ప్రభువు సెలవిచ్చి యున్నాడు. నిజానికి దేవుడు మన ధనమును కోరుట లేదు గాని మన హృదయమును, మన ఆత్మను కోరుచున్నారు. దేవుని పనికొరకై ధనమును ఇవ్వాలి. ఆర్థిక సంబంధమైన నిర్ణయాలు ఆత్మసంబంధమైన నిర్ణయా లుగా యుండాలి.

**3. బర్నబా సత్పురుషుడు : (Good man)**

అపో.కా. 11:24 అతడు పరిశు ద్ధాత్మతోను విశ్వాసముతోను నిండు కొనిన సత్పురుషుడు. బహుజనులు ప్రభువు పక్షమునచేరిరి. బైబిలులో ఒకటి క్రీస్తును గూర్చి రెండవదిగా బర్నబాను గూర్చి సత్పురుషుడని వ్రాయబడెను. క్రీస్తునందు విశ్వాసముకల్గిన మంచి క్రైస్తవుడు కనుక బహుజనులు ప్రభువు పక్షమున చేరిరి. దేవునితో మంచి సంబంధాన్ని కల్గినటు వంటి మంచి వ్యక్తిగా యున్నాడు. అంతే కాక ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొని యుండుడి అని అందరిని హెచ్చరించెను. అతని ప్రవర్తనను బట్టి

అనేకులు ప్రభువుతట్టు త్రిప్పబడిరి.

**4. బర్నబా విశ్వాసముగల వ్యక్తి (Faithful Man)**

అపో.కా. 11:24 "అతడు పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను నిండుకొనినవాడు" అనగా విశ్వాసముతో జీవిస్తున్న వ్యక్తి. "విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపము హెబ్రీ 11:1. క్రీస్తు యేసునందు విశ్వాసముంచుట ద్వారా విశ్వాసములో జీవించాలి. మన యౌవనస్తులను విశ్వాసములో నడిపించాలి. చాలా మందికి పాతజ్ఞాపకాలే ఉంటాయి. ఇశ్రాయేలీయులు దేవుడు వాగ్దాన భూమిలోనికి తీసికొని వెళ్తానని చెప్పినపటికి ఇంకా ఐగుప్తుదేశములోని పాతజ్ఞాప కాలతోనే యున్నారు. దేవుని పై విశ్వాసము లేని జనాంగము వాగ్ధత్త దేశములోని ప్రవేశించలేక పోయారు. జరిగి పోయిన వాటిని జ్ఞాపకము చేసి కొనకుండా జరగబోవు దానిని గూర్చి భయపడకుండా దేవుడు అనుగ్రహించువాగ్దాత్త భూమిలోనికి అనగా పరలోకమును చేరుటకు నిరీక్షణ గలవారమై ఆయనరాకడ పర్యంతము విశ్వాస జీవితమును సాగించాలి. హెబ్రీ 11:8 "అబ్రహాము పిలువబడినప్పుడు విశ్వాసమును బట్టి ఆపిలుపునకులోబడి తాను స్వాస్థ్య ముగా పొందనై యున్న ప్రదేశమునకు బయలు వెళ్ళెను. మరియు ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగకయే బయలు వెళ్లెను.

**5. బర్నబా ఆత్మల సంపాదకుడు (Soul Winner)**

అపో. 11:24 "బహుజనులు ప్రభువు పక్షమున చేరిరి'. అపో.కా. 11:23 అతడు వచ్చి దేవుని కృపను చూచి, సంతోషించి ప్రభువును స్థిర హృదయముతో హత్తు కొనవలెనని హెచ్చరించెను". బర్నబా సువార్త పరిచర్యలో ఎక్కువగా పాల్గొన్నాడు. ప్రజల ఎడల మంచి ప్రేమను కల్గి రక్షణ భారమును కల్గి అతని ప్రవర్తన ద్వారా, విశ్వాసముద్వారా అనేక మందిని ప్రభువు యొద్దకు నడిపించాడు. మనము ఎక్కడికో విదేశాలకు వెళ్ళి సేవ చేయన వసరము లేదుగాని, మన మున్న చోటు నుండే ప్రభువు వాక్యాన్ని ఇతరులకు ప్రకటించాలి. మన ప్రవర్తన ద్వారా మనవిశ్వాసముద్వారా వారిని క్రీస్తులోనికి బాప్తిస్మము పొందులాగున ప్రయత్నించాలి.

**6. బర్నబా కనికరము గలవాడు (Gracious Man)**

అపో.కా. 15:36-40 వచనములలో చూచినట్లయిన "కొన్ని దినములైన తరువాత - ఏయే పట్టణములలో ప్రభువు వాక్యమును ప్రచురించితివో ఆపట్టణములలో నున్న సహోదరులవద్దకు వెళ్ళి వారే లాగున్నారో చూతము అని పౌలు బర్నబాతో

అన్నపుడు. మార్కు అను మారు పేరు గల యోహానును వెంటబెట్టుకొని పోవుటకు బర్నబా ఇష్టపబడెను గాని పౌలు అభ్యంతరము తెలిపెను ఎందు కనగా పంఫులియాలో పనికొరకు తమతో కూడా రాకుండా తమ్మును విడిచి వెళ్ళినవానిని వెంట పెట్టు కొనిపోవుట యుక్తము కాదనెను. అప్పుడు వారిమధ్య తీవ్రమైన వాదము జరిగి ఒకరి నొకరు వేరైపోయిరి. బర్నబా మార్కును వెంట బెట్టుకొని కుప్రకు, పౌలు సీలను వెంట బెట్టుకొని సిరియా కిలికియకు వెళ్ళెను". మార్కు బర్నబాకు బంధువు (కొలస్స 4:10). అపో 13:13 అయితే పంఫులియాకు పరిచర్య కొరకై వెళ్ళాలిని పౌలు చెప్పినపుడు మార్కు (యోహాను) రాకుండా యెరూషలేమునకు వెళ్ళాడు. అందుచేత పౌలుకు అతనిని తీసికొని వెళ్ళటకు ఇష్టము లేదు. దేవుని పనిలో మార్కు నమ్మకస్తుడుకాడను భావము పౌలులో యున్నది. కాని బర్నబా మార్కు కూడా దేవుని పనిలో పాలివాడగునట్లుగా అతనిని తోడ్కొనికుప్రకు వెళ్ళెను. ఇలా వారు విడిపోయినప్పటికి దేవుని పని రెండింతలుగా అయింది. పౌలు ఒకవైపు బర్నబా మరోవైపు దేవుని పనినిమిత్తమై వెళ్ళారు. దేవుని ఎడల భయభక్తులు గలవారి మధ్య కూడా తీవ్రమైన వివాదాలు కలుగువచ్చు. కాని ఇలాంటి వివాదాలు మంచిది కాదు. బర్నబా మార్కును క్షమించి అతనిని పరిచర్యకు తీసికొని పోయెను. కనుక మనము క్షమించే మనస్సు కలిగి యుండాలి. క్షమాగుణము లేకపోతే ఆత్మీయ ఎదుగుదల అణచివేయబడుతుంది. అది దేవునికిని మనకును అడ్డంకిగా ఉంటుంది. కను బర్నబావలె ఇతరుల ఎడల కనికరము కల్గియుండాలి.

బర్నబాకు కల్గిన పై మంచి గుణాలను మనము కూడా కల్గియుండి విశ్వాసమునందు స్థిరముగా యుండి అనేకులను క్రీస్తులోనికి క్రీస్తుసంఘము లోనికి నడిపించుటకు ప్రయత్నము చేయుదము.

– బి.యస్.ఎ. సువార్త

మీరు సత్యవాక్కు మాసపత్రిక చందా చెల్లించారా? లేదా ఇప్పుడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకొనండి. క్రొత్తవారిని చేర్పించండి.

– ఎడిటర్

# ప్రభువు దినమును ఎట్లు పయోగించుచున్నావు?
## (Treatment of the Lord's Day)

ఇదొక చిన్నకథ : బాలుడొకడు మంచిరైతు యొక్క మామిడి తోటకు వెళ్ళి ఆతోటలోని పండ్లను గూర్చి ఆశపడుచు దానిళిని చూస్తు యున్నాడు. ఆతోటలో బాగుగా పండిన మధురమైన పండ్లను అతడు చూస్తూయుండగా ఆతోట యజమాని బాలుని కండ్లలో ఆశను చూసి, వానిని ప్రేమించి ఆ చెట్టుకున్న ఆరు పండ్లను కోసి వానికిచ్చాడు. ఆబాలుడు వాటిని తీసికొని వెంటనే వెళ్లి పోయాడు గాని యజమానికి కృతజ్ఞత చెప్పలేదు, గాని అతడు మరలా వచ్చి ఆ చెట్టులేదు, గాని అతడు మరలా వచ్చి ఆ చెట్టుకున్న ఏడవ పండును కూడ కోసికొని, దొంగిలించి వెళ్లిపోయాడు.

ఈ బాలుడస్సలు మంచివాడు కాదు, మంచిపని చేయలేదని మనం అనుకొంటాము. అతడా యజమానికి కనీసము కతజ్ఞత చెప్పలేదు, సరి గదా ఏడవపండును కూడ దొంగిలించాడు. అయితే వేలకొలది, లక్షల కొలదీ స్త్రీ పురుషులు నేడు చేయు చున్న పనియదే! వారు దేవుడిచ్చిన ఆరు దినములను తమ స్వార్థ ప్రయోజనాల కొరకు వాడుకొంటారు. ప్రభువుకు కనీసం కృతజ్ఞత కూడా చెల్లించరు. సరిగదా ప్రభువు దినము వచ్చేసరికి దేవుని నారాధించుట మాని, దానిని కూడ తమ కొరకే వాడుకొంటారు. "ఆ రోజు ఒక్కటే మాకు సెలవు". "నేను చాల అలసి పోయాను, ఆ రోజుననే నేను కొంత విశ్రాంతి తీసికొంటాను" అని వారు నానావిధ సాకులు చెబుతారు.

అయితే ప్రభువు దినము ప్రభువుది. మనదికాదు. మనకున్న రోజు అదొక్కటే కాదు ఆలోచనాపరులైన ప్రజలు ఎందుకు అంతస్వార్థ పరుల వుతారు? ప్రజలు ఆ రోజంతా నిద్రపోతారు. టి.వి. చూస్తూ యుంటారు ఆటలాడతారు, గాని దేవుని ప్రజలతో కూడి ఆరాధన చేయుటకురారు ఎందువలన? వాడు ప్రభువు దినమును దొంగిలించుట లేదా? "కొందరు మానుకొనుచున్నట్టుగా మీరు సమాజముగా కూడుట మానవద్దు" (హెబ్రీ 10 :25).

– రేమాండ్ కెల్సీ

# "ఆయన తన తండ్రి కొడుకే"

"ఆయన తన తండ్రి కొడుకే" యనే మాటను మనం తరుచు వింటూయున్నాము. టే ఒకడు తన తండ్రి లాంటివాడేయని మన భావం. తండ్రి మంచి చేసినా, చెడు నా కుమారుడు కూడ అట్లే చేస్తే సాధారణంగా పైమాటలను మనం చెబుతాము. టే ఆయా గుణాలను తండ్రి నుండి కుమారుడు పొంది యున్నాడని మన భావం.

ఎవడైనా ఒక కుమారుని చూపించి అతనిలో ఏపాపము లేదని చెప్పగలిగితే అది ం ఘనము. అట్టివానిని కనుగొనుటకు మనం శ్రద్ధగా వెదకాలి. ఆ కుమారుడు ఎవ్విధమైన సకరపు మాటలు గాని చేష్టలుగాని చేయకుండా, తాను చెప్పేదంతా, చేసేదంతా ుల క్షేమార్థమై యుంటే అది ఎంత ఘనము.

బైబిలు అట్టి ఒక కుమారుని గూర్చి చెప్పుచున్నది. "ఈయన నాప్రియకుమారుడు యన యందు నేను ఆనందించుచున్నాను అను శబ్దము మహాదివ్య మహిమనుండి యన యొద్దకు వచ్చినప్పుడు తండ్రియైన దేవుని వలన ఘనతయు మహిమయు పొందెను" పేతురు 1:17). పైన చెప్పుకొనిన లక్షణములు క్రీస్తులో మనకు కనబడును ఆయనలో టము కనబడలేదు. ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు, ఆయన శ్రమ బడియు బెదిరింపక న్యాయముగా తీర్పుతీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను" పేతురు 1:22–23). అంతేకాదు "క్రీస్తు కూడ మీకొరకు బాధపడి మీరు తన డుగుజాడల యందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను" (21 వచనము) నం ఆయన అడుగు జాడల యందు ఎందుకు నడుచుకోవాలి? ఏలయనగా మనం ునకు విధేయులమైతే దేవుని పిల్లలమవుతాము (యోహాను 1:12; రోమా 8:14; ిప్పీ 2:15; 1యోహాను 3:1).

యేసువలె మనము పరిపూర్ణులముకాము, అయినను ఆయన అందు కొరకే తన క్తమును చిందించారు. "అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు స్తు రక్తము వలన మీపస్థులై యున్నారు" (ఎఫెసీ 2:13). "నేను వారిలో నివసించి ంచరింతును, నేను వారిదేవుడనై యుందును . వారు నా ప్రజలై యుందురు – కావున ారు వారి మధ్యనుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ుట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకుతండ్రినై ుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు ప్పుచున్నాడు" (2 కొరింథీ 6:17–18).

పరలోకమందలి మన తండ్రి కుమారుల వలె కుమార్తెలవలె యుండుటకు మనకు ంత గొప్ప తరుణం లభించినదో గదా !

– రోబర్ట్ మాస్

# మీకొకగొప్పసదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500/- రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O. పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్‌విద్యార్ధులకు, బోధకులకు, తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O.పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.


## Satya Vani

#7-9-35, Sambamurth Street,
Kakinada - 533 004. Ph: 0884 - 2363722



RNI Regd. No. 69973/98
Postal Regd. No. VM/KD/02/2012-2014


To

From:

**SATYA VAKKU**

P.O. Box 80, Kakinada - 533 001


Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 00